షూటింగ్‌బాల్‌లో జాతీయస్థాయికి

అమరేందర్

అమ్రాబాద్, జనవరి 13 : మండలంలోని బీకే తిర్మలాపూర్ గ్రామానికి చెందిన నల్లమలవాసి క్రీడాకారుడు అమరేందర్ షూటింగ్‌బాల్ సీనియర్ విభాగం నుంచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రాఘవేందర్ సోమవారం తెలిపారు. గత నెల డిసెంబర్ 23 నుంచి 25 వతేదీ వరకు నల్గొండ జిల్లాలో జరిగిన షూటింగ్‌బాల్‌లో జాతీయస్థాయికి ఎంపిక య్యాడని, ఈ నెల 17,18,19 వతేదీల్లో ఒడిస్సాలోని పూరీలో జరిగే షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటాడని ఆయన తెలిపారు. అమరేందర్‌కు జిల్లా అసోసియేషన్ శుభాకాంక్షలు తెలిపారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు

బండలాగుడు పోటీల్లో పాల్గొన్న వృషభాలు

తాడూరు, జనవరి 13 : మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అంతరాష్ట్ర వృషభరాజుల బండలాగుడు పోటీలు సోమవారం నిర్వహించారు. పోటీలకు ఆంధ్రా, ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి 14జతల వృషభరాజులు పాల్గొన్నారు. పోటీలకు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి తాడూరుకు చెందిన సంద మల్లయ్య గెలుపొందగా వారికి రూ.80వేల అందించగా, రెండో బహుమతిగా యాదిరెడ్డిపల్లికి చెందిన అఖిలేష్‌రెడ్డి వృషభాలు గెలువగా రూ.70వేలు అందజేశారు. మూడోబహుమతిగా ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లాకు చెందిన షబ్బీర్ వృషభాలు రూ.60వేలు అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 13 : జిల్లా గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డిచే క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు.

కార్యక్రమంలో జిల్లాగౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు సంజీవ గౌడ్, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్‌గౌడ్, జిల్లా ప్రచారకార్యదర్శి కృష్ణయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిశోర్‌గౌడ్, డివిజనల్ అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని న్యాయం చేయాలని ధర్నా

ధర్నా చేస్తున్న బాధితులను సముదాయిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి రూరల్, జనవరి 13 : ఆదివారం రాత్రి కల్వకుర్తి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని సోమవారం కుటుంబసభ్యులు బంధువులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నాగరాజు మృతితో ఆ కుటుంబం రోడ్డున పడిందని వారికి తగిన న్యాయంచేయాలని కోరుతూ గంటకు పైగా సిల్వర్‌జూబ్లి క్లబ్ ఎదుట ధర్నా చేశారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వ్యక్తిగత సాయం అందించి ఓదార్చారు. ప్రమాదానికి కారణమైన లారీవిద్యుత్ స్తంభం నుంచి కల్వకుర్తి పోలీసులు, విద్యుత్ శాఖాధికారులు, మున్సిపల్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి లారీ బయటకు తీశారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ సింగ్, ఆనంద్‌కుమార్, సంజీవ్‌యాదవ్, విజయ్‌కుమార్ రెడ్డి వెంకట్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చారకొండ, జనవరి 13 : మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన ఎల్క శ్రీను, ఎల్లయ్యగౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మండలంలోని జూపల్లిలో బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మాజీ జెడ్పీవైస్‌చైర్మన్ బాలాసింగ్‌తో కలిసి పరామర్శించారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

కబడ్డీ టోర్నమెంట్‌కు హాజరైన క్రీడాకారులు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 13 : ప్రభుత్వాలు గ్రామీణ క్రీడాకారులను నిర్వహించి ప్రోత్సహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. సోమవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశిటిక్యాల గ్రామంలో ఉమ్మడిజిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ రెండో రోజు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అచ్చుతారెడ్డి, కృష్ణారెడ్డి, అమరేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పుల్లారెడ్డి, వెంకటయ్య, యాదగిరిచారి, బీరయ్య, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు, సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్ పాల్గొన్నారు.

15న బండలాగుడు ప్రదర్శన

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 13 : మండలంలోని తూడుకుర్తిలో 15న వనపర్తి రోడ్డు రైస్ మిల్లు దగ్గర అంతరాష్ట్ర సీనియర్ వృషభాలతో బండ లాగుడు పోటీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు శివరామాలయ దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే హాజరవుతారన్నారు. మొదటిబహుమతికి రూ.70వేలు, రెండోదికి రూ.60వేలు, మూడోది రూ.50వేలు, నాల్గవది రూ.40వేలు, ఐదోజతకు రూ.30వేలు, ఆరోజతకు రూ.20వేలు ఇవ్వనున్నారు. బుధవారం ఉదయం 8గంటల లోపు రూ.1,116ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **PUCHALA PRATHAP REDDY** S/o **PUCHALA CHINA REDDY,** R/o H.No: 1-3/1, Mahammadabad, Wanaparthy Dist. Telangana., hereby State that my name was recorded in My Passport **No. B88033193** as POCHALLA PRATHAP REDDY S/o CHINNA REDDY POCHALLA. My actual and correct name is **PUCHALA PRATHAP REDDY** S/o **PUCHALA CHINNA REDDY.**
NT-MBNR

CHANGE OF NAME
★ I, **GUNDLA LAXMA REDDY** S/o **GUNDLA GAL REDDY,** R/o H.No: 39-19, Bandar Nagar, Wanaparthy Town and Dist. Telangana., hereby state that my name was recorded in my Passport **No.A8489920** as GUNDLA LAXMI REDDY. My actual and correct name is **GUNDLA LAXMA REDDY** S/o **GUNDLA GAL REDDY.**
NT-MBNR

CHANGE OF NAME
★ I, **Gundla Radha W/o Gundla Laxma Reddy,** R/o H.No: 39-19, Bandar Nagar, Wanaparthy Town and Dist.Telangana., hereby state that I have changed My name from **Gundla Radha Rani to Gundla Radha.**
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

భోగభాగ్యాల భోగి

- నేడు సంక్రాంతి 'సంబురం'
- పట్టణం, పల్లెల్లో వైభవంగా భోగి
- పండగకు ఆలయాల వద్ద ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్ పట్టణంలో భోగి మంట కాపుతున్న ప్రజలు


ఉమ్మాపూర్‌లో భోగి మంటలను కాచుకుంటున్న గ్రామస్తులు

నాగర్‌కర్నూల్, జనవరి 13 : సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకు నేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. సంబురాల్లో భాగంగా మంగళవారం ప్రజలు జిల్లా కేంద్రం తో పాటు ఆయాగ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. దీంతో సోమవారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో తెల్లవారుజామునే భోగి మంటలు వేశారు. మంటల చుట్టూ బొడ్డమ్మ ఆడుతూ పట్టణ ప్రజలు, యువతులు, చిన్నారులు సందడి చేశారు. పాత వస్తువులు భోగి మంటల్లో కాల్చివేశారు. చెప్పుకునేందుకు కీడుపండుగ అయినప్పటికీ ప్రజలు, రైతులు ఎంతో ఇష్టంగా జరుపుకోనున్నారు. ముఖ్యంగా సంక్రాంతి అంటేనే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఇష్టపూర్తిగా జరుపుకొంటారు. పట్టణంలోని పలు వీధుల్లో నెలకొన్న ఆలయాలు ముస్తాబయ్యాయి. జిల్లా కేంద్రంలోని పలుదుకాణాలు రద్దీ గా కనిపించాయి. ముఖ్యంగా ఆడపడుచులు ముత్యాల ముగ్గులు వేసేందుకు రంగుల కొనుగోలు చేస్తూ కనిపించారు.

అమ్రాబాద్‌లో..

అమ్రా బాద్ జనవరి 13 : అమ్రా బాద్, పదర ఉమ్మడి మండలాల్లోని ప్రజలు మూడు రోజుల సంక్రాంతి సంబురాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, జనవరి 13 : పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షుడు పోకల శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 మందిమహిళలు పాల్గొన్నారన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు.

వంగూరులో..

వంగూరు, జనవరి 13 : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం భోగి వేడుకలను ప్రజలు నిర్వహించారు. ప్రజలు ఉదయాన్నే లేచి భోగి మంటలను కాచుకున్నారు. పట్టణప్రాంతాల్లో వున్న ప్రజలు గ్రామాలకు వచ్చి పండుగ వేడుకల్లో పాల్గొంటున్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 13 : మండలంలోని తర్నికల్ గ్రామంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో సోమవారం బీఆర్ఎస్ నాయకుడు సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం బహుమతులను అందజేశారు. అదేవిధంగా కుర్మిద్ద గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దామోదర్‌గౌడ్, విజయ భాస్కర్, శేఖర్, బాలరాజుతోపాటు పలువురు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు.

బహుమతులు అందజేత

వెల్దండ, జనవరి 13 : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ అవరణలో రిక్రియోషన్‌క్లబ్ ఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు, పాఠశాల స్థాయి ఆటలపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వైఎస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి అమర్‌నాథ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ విజేందర్‌రెడ్డి, ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 13 : మండలంలోని పలుగ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండలంలోని పెద్దకార్పాముల గ్రామంలో మండలకేంద్రంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, మాజీసర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, మాజీగ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ విష్ణు, అశోక్‌రెడ్డి, మత్స్యస హకార సంఘం అధ్యక్షుడు ఎల్లయ్యలు బహుమతులను అందజేశారు.

బల్మూరులో..

బల్మూరు, జనవరి 13 : సంక్రాంతి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ప్రజలు భోగిని ఘనంగా నిర్వహించారు. వలసవెళ్లిన వారు గ్రామాల్లోకి రావడంతో పండుగ వాతావరణం నెలకొన్నది.

అచ్చంపేటలో ముగ్గులను పరీక్షిస్తున్న న్యాయనిర్ణేతలు

తర్నికల్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న సురేష్‌గౌడ్

వెల్దండలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైఎస్ రెడ్డి

కొల్లాపూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిచేయడం హేయమైన చర్య

వంగూరు, జనవరి 13 : రాష్ట్రంలోని భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి చేయడం హేయమైన చర్యని మండల బీఆర్ఎస్ నాయకుడు అన్నారం లక్ష్మణ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షాల పార్టీ కార్యాలయాలపై ఏనాడు దాడులు చేసిన ఘటనలు లేవన్నారు. ఇప్పటికైనా ఈ సంస్కృతిని కాంగ్రెస్ మానకపోతే ప్రజలే సరైన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

ఆదివాసికినల్లమలగైడ్‌గా నియామకం

టైగర్ రిజర్వుకిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే, డీఎఫ్‌వో

అచ్చంపేట, జనవరి 13 : అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టులో అక్కమహాదేవి గుహలు సందర్శించేందుకు వచ్చే పర్యాటకులకు బీకే ఉప్పునుంతల ఆదివాసి యువతి లింగమ్మను గైడ్‌గా నియమించారు. ఇంటర్‌వరకు చదువుకున్న లింగమ్మను అటవీశాఖ అధికారి రోహిత్‌తో పాటు ఆధ్వర్యంలో అక్కమహాదేవి గుహల ప్రాముఖ్యతను తెలిపేవిధంగా శిక్షణ ఇచ్చారు. చెంచుల్లో మొదటి యువతిని గైడ్‌గా నియమించారు. సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీఎఫ్‌వో నియామక బాధ్యతలు అప్పగించారు. చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మాజీఎంపీ జగన్నాథం మృతి బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

జగన్నాథం భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, జనవరి 13 : నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథంకు మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు, జగన్నాథం భౌతికకాయానికి పూలమాలలు వేశారు. జగన్నాథం కుటుంబసభ్యులను ఓదార్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జగన్నాథం చేసిన అసమాన పోరాటాన్ని జైపాల్‌యాదవ్ గుర్తు చేశారు. అదేవిధంగా జగన్నాథం కుటుంబాన్ని ఎమ్మెల్యే నారాయణరెడ్డి పరామర్శించారు. జగన్నాథం భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కాగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు విజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

జగన్నాథం మృతికిసంతాపం : మాజీ ఎమ్మెల్యే మర్రి

నాగర్‌కర్నూల్, జనవరి 13 : మాజీఎంపీ మందజగన్నాథం మృతికి మాజీఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి సంతాపం తెలిపారు. నాగర్‌కర్నూల్ ప్రజలకు సుదీర్ఘకాలం పార్లమెంట్ సభ్యుడిగా సేవలందించిన మంద జగన్నాథం మృతి బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారు చేసిన కృషి, బీఆర్ఎస్ పార్టీకి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 13: బిజినేపల్లిలోని ప్రధాన కూడలిలో సోమవారం మాజీ ఎంపీ మంద జగన్నాథంకు ఘన నివాళులర్పించారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో తిరుపతయ్య శ్రవణ్‌కుమార్, లక్ష్మణ్, పర్వతాలు, వాల, విల్సన్, విజయ్‌కాంత్ తదితరులు ఉన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 13 : మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతికి సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్, దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, నాయకులు స్వామి, దానం జగన్నాథ్, బాల్‌రాజు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, జనవరి 13 : మాజీఎంపీ మంద జగన్నాథం మృతికి పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలో ప్రజా విశ్వాస స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సోమశిల బీటీ రోడ్డుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో గధం సురేశ్, మధు, రాము, శ్రీను, మహేశ్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కల్వకుర్తి, జనవరి 13 : లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్ జయంతిని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రామచంద్రా రెడ్డి దుప్పట్లును సోమవారం కుర్మిద్దలో వృద్ధులకు. వితంతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

కార్మికుడికి రూ.లక్ష ఆర్థికసాయం

చారకొండ, జనవరి 13 : మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన పారిశుధ్య కార్మికుడు నరేశ్ ఇంటి నిర్మాణానికి మాజీ ఎంపీపీ నిర్మలా విజేందర్ గౌడ్ రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఇంటి నిర్మాణానికి అందజేసిన ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట మాజీ ఉపసర్పంచ్ రాణిన రేదర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయిలో సత్తాను చాటాలి

క్రీడాకారులను అభినందిస్తున్న మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి రూరల్, జనవరి13 : క్రీడాకారులు సాధన చేస్తు జాతీయస్థాయిలో సత్తాను చాటాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం,ఎస్సై మాధవ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో ద్వితీయ స్థానంలో పాలమూరు జట్టు నిలవడంపై క్రీడాకారులను నిర్వాహకులను సోమవారం వారిని అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు రాజు,స్కైలాబ్, పీడీలు ప్రకాశ్, పురం చంద్,పీఈటీలు రమేశ్, శ్రీను, జయరాం ఉన్నారు.

చెరువులోపడి వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్, జనవరి 13 : ఓ వ్యక్తి చెరువులోపడి మృతి చెందిన ఘటన తెలకపల్లి మండలం లక్నారం గ్రామంలో సోమవారం చోటు చేసుకున్నది. తెలకపల్లి ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం లక్నారం గ్రామానికి మాన్యం మహేశ్(40) అదేగ్రామానికి చెందిన దాసర్ల సుధాకర్ అనే వ్యక్తి వద్దకు కూలీకి వెళ్లాడు. మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో బహిర్భూమికి ప్రమాదవశాత్తు కాలు జారి చెరువు నీటిలోపడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య మన్యం తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ఎస్సై తెలిపారు.

రెండు ఇసుకట్రాక్టర్ల పట్టివేత.. కేసు నమోదు

నాగర్‌కర్నూల్, జనవరి 13 : తెలకపల్లి మండలంలోని నడిగడ్డ గ్రామ శివారులో గల దుందుభి వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని ఇవరువు డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలకపల్లి ఎస్సై నరేశ్ తెలిపారు. టీఎస్ 31టీఏ 1242, ట్రాలీ నెంబర్ టీఎస్ 31టీఏ 1243, మరో ట్రాక్టర్ టీఎస్ 31టీఏ 7813, ట్రాలీ టీఎస్ 31 టీఏ 7814 నెంబర్ గల ట్రాక్టర్లు సదరు ట్రాలీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు తెలకపల్లిలోని హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్లు గౌరారం గ్రామానికి చెందిన రేకుల శివ, రఘుపతిపేటకు చెందిన మొక్తాల శివ, యజమాని నడిగడ్డకు చెందిన మద్దెల బుడసాయిబా బుఖపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

క్రిమిసంహారక మందుతాగి వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్, జనవరి 13 : క్రిమిసంహారక మందు తాగి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన తెలకపల్లి మండలం గౌరారంలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల మేరకు.. గౌరారం చెందిన సింగరాజు శేఖర్(39) అనే వ్యక్తి ఏడాదికాలంగా మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా జులాయిగా తిరుగుతున్నాడు. దీంతో భార్య మంగమ్మ, మామ రాములు మందలించడంతో ఈనెల 8వ తేదీన మధ్యాహ్నం క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జోరుగా సంక్రాంతి క్రీడాపోటీలు

గైరాన్‌తండాలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై శంషొద్దీన్

కల్వకుర్తి, జనవరి 13 : మండలం తాండ్ర గ్రామంలో సోమవారం తాండ్ర ప్రీమియర్‌లీగ్-3 ప్రారంభమైంది. టోర్నమెంట్‌ను గ్రామ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. టోర్నీ ప్రారంభాన్ని పురస్కరించుకుని బొజ్జ రాజశేఖర్‌రెడ్డి సమకూర్చిన టీషర్ట్‌లను క్రీడాకారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయి

చారకొండ, జనవరి 13 : క్రీడలు స్నేహబంధంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎస్సై శంషొద్దీన్ అన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని మండలంలోని గైరాన్‌తండాలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ యువత క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు పొందాలని చెప్పారు. కార్యక్రమంలో బాల్‌రాం గౌడ్, గోపినాయక్, సాయికుమార్ పాల్గొన్నారు.

హోరాహోరీగా ముగిసిన క్రీడాపోటీలు

లింగాల, జనవరి 13 : మండలంలోని కోమటికుంట గ్రామంలో సంక్రాంతి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని మూడు రోజులుగా నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ క్రీడాపోటీలు సోమవారం హోరాహోరీగా ముగిసాయి. లింగాల, బల్మూరు, తెల్కపల్లి మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్ విభాగంలో 10 జట్లు పాల్గొనగా లింగాల, సూరాపూర్ జట్లు ఫైనల్‌లో తలపడగా మంచి ప్రతిభ కనబర్చి లింగాల జట్టు మొదటి బహుమతి కైవసం చేసుకోగా సూరాపూర్ జట్టు రెండో బహుమతిని సొంతం చేసుకున్నది. అదేవిధంగా కబడ్డీ విభాగంలో 14జట్లు పాల్గొనగా లింగాల, కోమటికుంట జట్లు ఫైనల్‌లో తలపడగా లింగాల జట్టు మొదటి బహుమతిని సొంతం చేసుకోగా కోమటికుంట జట్టు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆరోగ్యానికి క్రీడలు అవసరం

బల్మూరు, జనవరి 13 : క్రీడలు ఆరోగ్యానికి ఎంతో అవసరమని మాజీసర్పంచు విష్ణు అన్నారు. సోమవారం బాణాల గ్రామంలో క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. సంక్రాతి సందర్భంగా ప్రతిపోటీలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహాదేవ పుల్, తుమ్మెన్‌పెట, అనంతవరం, కొత్తపల్లి తదితర గ్రామాల్లో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు.

లట్టుపల్లిలో క్రికెట్ పోటీలు

బిజినేపల్లి, జనవరి 13 : మండలంలోని లట్టుపల్లి, పోలేపల్లి గ్రామాల్లో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ప్రతిసారి మాదిరిగానే ఈ సారి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోటీలను నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున క్రికెట్ టీమ్‌లు పాల్గొన్నాయి. కాగా ఈనెల 17వ తేదీ వరకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గోవిందు, అశోక్‌కుమార్, శివ, గోపాల్ ఉన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

కొల్లాపూర్ రూరల్, జనవరి 13 : మండలంలోని ముక్కిడి గుండం గ్రామంలో గిరిజనసంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీయడానికి యువకులు, విద్యార్థులు, క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచులు దశరథం, శారదలోకేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామచందర్‌యాదవ్, వెంకటస్వామి, బాలు, నల్లవెల్లి క్రాంతి, మల్లయ్య, హర్యా బొజ్జ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో టీషర్ట్‌లు పంపిణీ చేస్తున్న సుదర్శన్‌రెడ్డి

ఫై